

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 332 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 03, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

రామ్ లీలా మైదానం..

జనరంజకం!



- లక్షలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
- దేశంలో పట్టు బిగిస్తున్న కాంగ్రెస్ పార్టీ
- ఓటు చోరీపై నిరంతర పోరాటాలు సాగుతున్నాయి
- జ్ఞానేష్ కుమార్ జైలుకు వెళ్లడం ఖాయం అంటున్న రాహుల్ గాంధీ
- ఒకే ఒక్క పిలుపుతో ఉలిక్కిపడేలా జన సమీకరణ జరిగింది
- దేశ సంపద మొత్తం కొద్ది మంది చేతుల్లోనికి వెళ్లింది
- రామ్ లీలా మైదానం భారీ బహిరంగ సభ దేశానికి ఒక సందేశం
- దేశంలో రైతులు యువత పూర్తి నిరుత్సాహంలో ఉన్నారు
- దేశ రక్షణ కోసం పోరాటాలు పతాక స్థాయికి చేరుతున్నాయి
- విద్యార్థి మేధావులను అరెస్టు చేసి జైల్లో పెడుతున్నారు : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానం కాంగ్రెస్ శ్రేణుల రాకతో సందడిగా మారింది. కాంగ్రెస్ నిర్వహించిన భారీ బహిరంగ సభలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు పాల్గొన్నారు. ఓటు చోరీ ఆరోపణలపై రాహుల్ గాంధీ మరోసారి తన గళాన్ని వినిపించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఎన్నికల సంఘం బాధ్యతలపై ప్రశ్నలు లేవనెత్తారు. ఓట్ల తొలగింపు, ఓట్ల చేర్పులపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. దేశ సంపద కొద్దిమంది పారిశ్రామికవేత్తల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని విమర్శలు చేశారు. రైతులు, యువత, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభలో ప్రస్తావించారు. విద్యార్థులు, మేధావులపై కేసులు, అరెస్టుల అంశాన్ని డాక్టర్ బరిగెల శివ ప్రస్తావించారు. తెలంగాణ నుంచి కూడా పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు సభకు తరలివచ్చినట్లు కథనంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణపై దేశవ్యాప్త చర్చకు సభ వేదికైందని ఆయన అభిప్రాయపడ్డారు.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

మురసు తుపాను ప్రభావంతో తెలంగాణలో వానలు..

తెలంగాణకు మురసు తుపాను ముప్పు
నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు
వాతావరణశాఖ హెచ్చరికలు జారీ



2



మాదిగ ఉద్యోగులకు పదోన్నతుల్లో న్యాయం!

ఎస్సీ వర్గీకరణ అమలుపై ప్రభుత్వ స్పష్టమైన ఆదేశాలు
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి అడ్లూరి చొరవకు మాదిగ ఉద్యోగ సంఘాల కృతజ్ఞతలు

వివరాలు 2లో

ప్రతిష్ఠాత్మకంగా 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశం నిర్వహణ

నవంబర్ 19 నుంచి 22 వరకు
హైదరాబాద్‌లో సదస్సు..
కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2



మంత్రి దామోదర స్వభావం దారుణం

బాధ్యత మరిచిన ఆరోగ్య శాఖ మంత్రి

జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావును బూతులు తిట్టిన దామోదర
కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ అధిష్టానాన్ని తిట్టినట్లు ఆరోపిస్తున్నారు
జుక్కల్ ఎమ్మెల్యే ఎదుగుదల మంత్రి కోపానికి కారణమా
డిసిసి పదవులు ఇప్పించుకున్నాడని కోపానికి వచ్చిన మంత్రి
సిడబ్ల్యూసి మెంబరై ఉండి క్రమశిక్షణ తప్పడం విచారకరం
తనకు జరిగిన అవమానం పై ఖచ్చితంగా పోరాడుతాను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

సోషల్ మీడియాలో వీడియో వైరల్.. దిగొచ్చిన అధికారులు!

హైకోర్టు ఆదేశాలతో బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తామని కలెక్టర్ ప్రకటన



జగిత్యాల(జై భీమ్ న్యూస్)

సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన చిన్నారి వీడియో నేపథ్యంలో జగిత్యాల జిల్లా అధికారులు స్పందించారు. మూడేళ్లుగా పెంచుకుంటున్న బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తామని కలెక్టర్ బీ. సత్యప్రసాద్ ప్రకటించారు. హిందూ సంప్రదాయం ప్రకారం దత్తత తీసుకుని, గత మూడేళ్లుగా బాలుడిని పెంచుకుంటున్న దంపతులు చట్టపరంగా దత్తత ప్రక్రియ పూర్తి చేయలేదనే ఫిర్యాదుతో అధికారులు బాలుడిని శిశు సంక్షేమ కేంద్రానికి తరలించినట్లు సమాచారం. ఈ వ్యవహారం హైకోర్టుకు చేరడంతో బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించాలని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, అధికారులు అప్పగించలేదని బాధితులు ఆరోపించారు. ప్రజావాణిలో తమ సమస్యను వివరించేందుకు వెళ్లిన తల్లిదండ్రులతో జగిత్యాల కలెక్టర్ బీ. సత్యప్రసాద్ దురుసుగా ప్రవర్తించారని, కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కింద కేసు వేసుకోవాలని సూచించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదిలా ఉండగా, చిన్నారి తన తల్లిదండ్రులను హత్తుకుని ఏడుస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ ఘటనపై తీవ్రస్థాయిలో చర్చ మొదలైంది. ప్రజల నుంచి వచ్చిన స్పందనతో ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి వచ్చిన ఒత్తిడి నేపథ్యంలో కలెక్టర్, శిశు సంక్షేమ అధికారులు స్పందించి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తామని ప్రకటించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఈరోజు లేదా రేపు బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తామని కలెక్టర్ బీ. సత్యప్రసాద్ వెల్లడించారు. చిన్నారి కన్నీళ్లు, తల్లిదండ్రుల ఆవేదనతో వైరల్ అయిన ఈ ఘటనలో చివరకు న్యాయం జరుగుతుందా? అన్నది ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

ములసు తుపాను ప్రభావంతో తెలంగాణలో వానలు..

తెలంగాణకు ములసు తుపాను ముప్పు
నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు
వాతావరణశాఖ హెచ్చరికలు జారీ



హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :

బంగాళాఖాతంలో ఏర్పడిన ములసు తుపాను ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. నేటి నుంచి గురువారం వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా మంగళవారం కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్, రెడ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. తుపాను ప్రభావంతో గంటల వ్యవధిలోనే వర్ష తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ములసు తుపాను మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు?నరసాపురం మధ్య తీవ్ర తుపానుగా మారి తీరం దాటే అవకాశం ఉంది. అనంతరం బుధ, గురువారాల్లో మధ్య తెలంగాణ జిల్లాల వైపు కదులుతూ క్రమంగా బలహీనపడవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఏ రోజు ఏయే జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉంటుందనే వివరాలను హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ ఎస్. స్టెల్లా వెల్లడించారు.సోమవారం రాష్ట్రంలోని ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్, మేడ్చల్?మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో భారీ వర్షాలు కురవవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు.మంగళవారం వర్ష తీవ్రత మరింత పెరగనుందని చెప్పారు. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో 20 సెంటీమీటర్లకు పైగా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఈ ప్రాంతాల్లోనూ అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయన్నారు.బుధవారం తుపాను ప్రభావం మరిన్ని జిల్లాలకు విస్తరించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు, చెరువులు, కాలువల సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాల వారీగా వాతావరణ శాఖ జారీ చేసే తాజా హెచ్చరికలను గమనిస్తూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని చెబుతున్నారు

రామ్ లీలా మైదానం జనరంజకం

లక్షలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
దేశంలో పట్టు బిగిస్తున్న కాంగ్రెస్ పార్టీ
ఓటు చోరీపై నిరంతర పోరాటాలు సాగుతున్నాయి
జ్ఞానేష్ కుమార్ జైలుకు వెళ్లడం ఖాయం అంటున్న రాహుల్ గాంధీ
ఒకే ఒక్క పిలుపుతో ఉలిక్కిపడేలా జన సమీకరణ జరిగింది
దేశ సంపద మొత్తం కొద్ది మంది చేతుల్లోనికి వెళ్లింది
రామ్ లీలా మైదానం భారీ బహిరంగ సభ దేశానికి ఒక సందేశం
దేశంలో రైతులు యువత పూర్తి నిరుత్సాహంలో ఉన్నారు
దేశ రక్షణ కోసం పోరాటాలు పతాక స్థాయికి చేరుతున్నాయి
విద్యార్థి మేధావులను అరెస్టు చేసి జైల్లో పెడుతున్నారు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశంలో ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనపై అంతుచిక్కని పోరాటాలు సాగుతున్నాయని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని రామ్ లీల మైదానంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన భారీ బహిరంగ సభ పూర్తిస్థాయిలో విజయవంతం కావడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఒక రకమైన జోష్ నింపడంతో పాటు కాంగ్రెస్ పార్టీ తరపున బిజెపి పాలిస్తున్న అసమర్థత ప్రజాస్వామిక పాలనపై నిరంతర పోరాటాలు చేసే విధంగా ఉందంటూ వివరించారు. లక్షలాది మందిని సమీకరించి భారతదేశానికి ఒక సందేశాన్ని పంపించాలనే ఉద్దేశాన్ని ఏఐసిసి ప్రధాన నాయకుడు రాహుల్ గాంధీ సంపూర్తిగా నెరవేర్చుకోగలిగాడని అభినందించారు. కేవలం ఒకే ఒక పిలుపుతో అన్ని రాష్ట్రాల్లోని ప్రజలు లక్షల సంఖ్యలో చేరి సభను విజయవంతం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. దేశంలో పోరాటాలు చేస్తున్న విద్యార్థులను కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని అది ప్రజాస్వామ్య పరిపాలనకు పూర్తి విరుద్ధంతోపాటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నట్లుగా స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. బిజెపి ప్రభుత్వ హాయంలో ప్రజాస్వామ్య విలువలు పతాక స్థాయిలో నాశనమైపోతున్నాయని దేశవ్యాప్తంగా డిఫరెంట్ కల్చర్ను తయారు చేస్తున్న బిజెపి దేశాన్ని పాలించే హక్కు లేదంటూ విమర్శించారు. బహిరంగ సభ మొత్తంలో రాహుల్ గాంధీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా దేశంలో ఓటు చోరీ జరుగుతుందని ఓట్లను తొలగించడం ఓట్లను కలపడం జాతీయ ఎన్నికల కమిషన్కు అలవాటుగా మారిపోయిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తినాడని అన్నారు. జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ముగ్గురు పదురుకొని దేశ పాలనను వాళ్ళ గుప్పిట్లోనికి తీసుకురావడం కోసం స్వచ్ఛంద ప్రభుత్వ సంస్థ అయినా జాతీయ ఎన్నికల కమిషన్ను ప్రైవేటు వ్యవస్థ లాగా మార్చేసి పలు రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహించడం చరిత్ర హీనమన్నారు. అభివృద్ధికి నోచుకోలేని పేద ప్రజలకు సంవత్సరాల కాలం పాటుగా అండగా నిలవలేకపోతున్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని దేశ ప్రజలను పాలించే హక్కు లేదంటు తీవ్రంగా విమర్శించారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా జాతీయ ఎన్నికల కమిషన్ ముందస్తు జాగ్రత్తలతో బిజెపిని అధికారంలోనికి తీసుకురావడానికి బిజెపి ఏజెంట్ లాగా పని చేయడం వాటిని న్యాయస్థానాలు కూడా ఖండించకపోవడం బాధాకరమన్నారు. ఒకవైపు సుప్రీంకోర్టులో జ్ఞానేష్ కుమార్ పై నిర్దిష్టమైన కేసులు నడుస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టుకు సరైన సమాధానం చెప్పకపోవడం అధికార దుర్వినియోగం పాటు రాజ్యాంగ విలువల చట్టం ధిక్కరణ కింద కేసులు నమోదు చేయబడే ఆస్కారం ఉందని వివరించారు.

రాహుల్ ప్రసంగం ప్రజానీరాజనం..

ఏఐసీసీ ప్రధాన నేత రాహుల్ గాంధీ బహిరంగ సభలో మాట్లాడిన విధానం దేశ ప్రజలను ఎంతగానో ఆకర్షించిందని ముఖ్యంగా తన ప్రసంగంలో దేశంలో జరుగుతున్న పలు రాష్ట్రాల ఎన్నికల వివరాలను ఎప్పటికప్పుడు సేకరిస్తూ జమ చేయబడిన ఓట్లను తొలగించబడిన ఓట్లను ఆధారాల రూపంలో దేశ ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్న విధానాలను జ్ఞాపకం చేయడం జాతీయ ఎన్నికల కమిషన్ విధానంపై దేశ ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారని అభినందించారు. జాతీయ ఎన్నికల కమిషన్ అవకతవకలపై దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆగడాలను పూర్తిస్థాయిలో దేశ ప్రజల దృష్టికి తీసుకురావడానికి రాహుల్ గాంధీ లాంటి రాజకీయ నాయకుడు బలమైన సాధనంగా వాడబడుతున్నాడని దేశ యువత రాహుల్ గాంధీ వైపు మొగ్గుచూపడం స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. దేశంలో సంపద మొత్తం అధాని, అంబానీ ఇతర కొంతమంది వ్యాపారస్తుల చేతుల్లో చేరిపోయిందని రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలకు పూర్తిగా మద్దతిస్తున్నామన్నారు సామాన్యులను జైల్లో పెడుతూ బిజెపి రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడడాన్ని రాహుల్ గాంధీ ఎదురిస్తుండడం శుభ పరిణామం అన్నారు. బెంగాల్ మధ్యప్రదేశ్ హర్యానా చత్తీస్గడ్ మహారాష్ట్ర కర్ణాటక లాంటి రాష్ట్రాల్లో జాతీయ ఎన్నికల కమిషన్ ఓటు చోరీకి పాల్పడిందని వాటి ఆధారాలను పూర్తిగా ధ్వంసం చేస్తూ న్యాయస్థానాలకు కూడా సమాధానం చెప్పలేనంతగా రహస్య విధానాలను పాటిస్తున్న జాతీయ ఎన్నికల కమిషన్ దేశ ప్రజలకు బాహాటంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందంటూ రాహుల్ గాంధీ హెచ్చరించడాన్ని పూర్తిగా సమర్థిస్తున్నామన్నారు. దేశంలో ఏ ఒక్క వర్గం ప్రజలు సంతృప్తిగా లేరని అన్ని వర్గాలు అసంతృప్తి మార్గంలో బిజెపిని వ్యతిరేకిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు.

సభ సందేశం..

రామ్ లీల మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభతో దేశ ప్రజలకు ఒక నూతనమైన సందేశాన్ని పంపించాలని రాహుల్ గాంధీ చేసిన ప్రయత్నం పూర్తిగా సఫలీకృతమైందని తెలియజేశారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతం నుండి భారీ ఎత్తున జన సమీకరణ జరిగిందని అంచనాలు వస్తుండగా సభ నిర్వహణలో గాని సభ సక్సెస్ లో గాని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెరచాటున అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారని విశ్వాసనీయ వర్గాలు చర్చించుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో అన్ని విధాలుగా ఆర్థిక సంక్షోభం ఏర్పడడాన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలే కాకుండా బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకోలేక ప్రజాభివృద్ధిని చేయలేకపోతున్నారన్నది స్పష్టంగా కనిపిస్తున్న సందర్భంలో దేశంలోని ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను సమర్థవంతంగా పాలించడానికి కేంద్ర ప్రభుత్వం అనుకున్న స్థాయిలో సహకరించడం లేదనేది వెలుగు చూస్తుందన్నారు. దేశ ప్రజలు అప్రమత్తం కావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని దేశాన్ని పట్టి పీడిస్తున్న బిజెపి పార్టీని ఓడించి తీరడం కోసం ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు.దేశాన్ని రక్షించుకోవడం కోసం అన్ని వర్గాల ప్రజలు ఆసక్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉద్యమాలు చేస్తున్న మేధావులను కఠినంగా శిక్షిస్తున్న బిజెపికి చుక్కలు చూపించే విధంగా దేశ పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను పూర్తిస్థాయిలో ఎండగట్టడం కోసం దేశ ప్రజలందరూ అప్రమత్తమై బిజెపి ప్రభుత్వాన్ని ఎదిరించాలని కోరారు. రామ్ లీలా మైదానం భారీ బహిరంగ సభతో దేశ ప్రజలు ఉన్న పాటుగా బిజెపి వ్యతిరేక విధానాలపై తిరుగుబాటుకు సిద్ధపడుతూదేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.



మంత్రి దామోదర స్వభావం దారుణం

బాధ్యత మరిచిన ఆరోగ్య శాఖ మంత్రి
జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావును బూతులు తిట్టిన దామోదర
కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ అధిష్టానాన్ని తిట్టినట్లు ఆరోపిస్తున్నారు
జుక్కల్ ఎమ్మెల్యే ఎదుగుదల మంత్రి కోపానికి కారణమా
డిసిసి పదవులు ఇప్పించుకున్నాడని కోపానికి వచ్చిన మంత్రి
సిడబ్ల్యూసి మెంబరై ఉండి క్రమశిక్షణ తప్పడం విచారకరం
తనకు జరిగిన అవమానం పై ఖచ్చితంగా పోరాడుతాను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు

న్యూఢిల్లీ జై భీమ్ న్యూస్ :

ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాల్సిన మంత్రి పచ్చి బూతులతో రెచ్చిపోవడం ఊహించడానికి అంత చిక్కని విధంగా ఉందని న్యూఢిల్లీలో కాంగ్రెస్ నేతల మధ్యలో జరిగిన వాగ్వివాదం బయటపెడుతుంది. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు ప్రజల కొరకు కష్టపడుతూ తనను గెలిపించిన ప్రజలకు సేవ చేయడం కోసం ఆహోర్నిశలు ప్రజల కోసం పనిచేయడాన్ని జీర్ణించుకోలేని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావును ఉచ్చరించడానికి పదజాలంతో దూషించడం ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులు తీవ్రమనస్థాపానికి గురయ్యారని అందులో భాగంగానే తనపై జరిగిన దాడిని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివతో పంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు తన ఆవేదన తెలియజేస్తూ తన రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక మంత్రి ఆవేశంగా మాట్లాడడం బాధను కలిగించినట్లు తెలపడం జరిగింది. 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన ఆరోగ్యశాఖ మంత్రి ఇంతలా దిగజారి మాట్లాడడం వెనకాల రాజకీయ ఎదుగుదల కుట్ర కోణాలు ఉన్నాయని తెలియజేయడం జరిగింది. డిసిసిలు నియమించడం ఏఐసిసి తీసుకుంటున్న నిర్ణయం అని పూర్తిస్థాయిలో ఖండిస్తూ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అటు ఏఐసీసీ కాంగ్రెస్ పెద్దలను దూషించడం సరైనది కాదని వివరించారు. తప్పు ఎవరు చేసిన తప్పేనంటూ జుక్కల్ ఎమ్మెల్యే బాధ వ్యక్తం చేయడం తో పాటు ఏఐసీసీ పెద్దలను కలిసి మంత్రిపై చర్యల కొరకు పోరాటం చేస్తానని తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సిడబ్ల్యూసి వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు రవి లాంటి నేతలకు జరిగిన విషయం అంత వివరించానని తెలపడంతోపాటు తనను మంత్రి తిడుతుండగా మల్లారెడ్డి రంగారెడ్డి నల్గొండకు చెందిన మల్లన్న సాక్షి సీనియర్ జర్నలిస్టు రాజశేఖర్ రెడ్డిలు సంఘటన స్థలం వద్ద ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో మరో మంత్రి ఎమ్మెల్యే పై విరుచుకుపడుతూ దూషించడం గమనిస్తుండగా గతంలో మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుండి తప్పించిన సిడబ్ల్యూసీ కమిటీ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావును పలువురు సాక్షుల సమక్షంలో దూషించిన దామోదర రాజనర్సింహపై ఏ విధమైనటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ప్రతిష్ఠాత్మకంగా 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశం నిర్వహణ

నవంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో సదస్సు..
కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ : 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఎఖీఅ) సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ నెల 19 నుంచి 22 వరకు జరగనున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.నవంబర్ 19న కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సమావేశాన్ని ఘనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు, వివిధ రాష్ట్రాల రోడ్లు, భవనాల శాఖ మంత్రులు, ఇతర దేశాల ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల డెలిగేట్లు హాజరుకానున్నారని తెలిపారు.సదస్సుకు వచ్చే అతిథులకు వసతి, రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా 'తెలంగాణ పెవిలియన్' ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌పై అన్ని మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ విమానాశ్రయం, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ప్రజా రవాణా కేంద్రాల్లో హోర్డింగులు, ప్రత్యేక విజువల్ ప్రకటనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు విమానాశ్రయాలు, మెట్రో రైళ్లలోనూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో డిసెంబర్‌లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా జరగనున్న గ్లోబల్ సమ్మిట్ 'ఇన్వెస్ట్ తెలంగాణ'కు ఇండియన్ రోడ్ కాంగ్రెస్ ప్రీ-సమ్మిట్‌గా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ సదస్సు ద్వారా తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేయాలని, రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

మాదిగ ఉద్యోగులకు పదోన్నతుల్లో న్యాయం!





ఎస్సీ వర్గీకరణ అమలుపై ప్రభుత్వ స్పష్టమైన ఆదేశాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి అడ్లూరి చొరవకు మాదిగ ఉద్యోగ సంఘాల కృతజ్ఞతలు

హైదరాబాద్, 2 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

ఎస్సీ వర్గీకరణ అమలులో ఎలాంటి సందిగ్ధతకు తావులేకుండా నియామకాలు, బదిలీ ద్వారా నియామకాలు, పదోన్నతులు, విద్యాసంస్థల్లో ప్రవేశాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు సాంఘిక సంక్షేమ శాఖ 2026 అక్టోబర్ 26న జారీ చేసిన మెమో ద్వారా గతంలో ఇచ్చిన ఆదేశాలను పునరుద్ఘాటించింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన చట్టం, ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలను అన్ని ప్రభుత్వ శాఖలు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు కచ్చితంగా అమలు చేయాలని సూచించింది. కొన్ని శాఖల్లో అమలుకు సంబంధించి స్పష్టత లోపిస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో తాజా ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంది.

సచివాలయ శాఖలకు ఆదేశాలు.. ఉల్లంఘనలపై ప్రభుత్వ హెచ్చరిక

సాంఘిక సంక్షేమ శాఖ ఆదేశాల అనంతరం అక్టోబర్ 28న సాధారణ పరిపాలన శాఖ కూడా సచివాలయంలోని అన్ని శాఖలు ఈ మార్గదర్శకాలను అమలు చేయాలని సూచించింది. తమ పరిధిలోని శాఖాధిపతులు, కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర స్వయం ప్రతిపత్తి సంస్థలకు అవసరమైన సూచనలు జారీ చేయాలని ఆదేశించింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వుల అమలులో ఎలాంటి ఉల్లంఘనలకు తావివ్వకూడదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో పదోన్నతులు, నియామకాలు, బదిలీ ద్వారా నియామకాలు తదితర అంశాల్లో నిబంధనల ప్రకారం వ్యవహరించేందుకు స్పష్టత ఏర్పడుతుందని మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు.

మంత్రి అడ్లూరికి ఘన సన్మానం.. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు


ఎస్సీ వర్గీకరణ అమలుపై స్పష్టమైన ఆదేశాలు వెలువడేలా చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసి పూలబొకే అందజేసి సత్కరించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగతో పాటు వివిధ మాదిగ ఉద్యోగ సంఘాలు, దళిత సంఘాల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, ఆర్థిక, వాణిజ్య పన్నులు, విద్యుత్, సాంఘిక సంక్షేమ శాఖలకు చెందిన పలువురు మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సామాజిక న్యాయం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ దిశగా ప్రభుత్వ ఆదేశాలు క్షేత్రస్థాయిలోనూ సమర్థంగా అమలవ్వాలని వారు ఆకాంక్షించారు.



బియ్యం అక్రమ వ్యాపారులపై కొరడా..

18 వ్యాపార సంస్థలపై పౌరసరఫరాల శాఖ దాడులు
11 కేసులు నమోదు
తూకంలో మోసం.. ధరల స్టిక్కర్ల మార్పు..
రేషన్ బియ్యం అక్రమ నిల్వలు గుర్తింపు

హైదరాబాద్, 2 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)



బియ్యం అక్రమ వ్యాపారానికి పాల్పడుతూ, కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచే వారిపై పౌరసరఫరాల శాఖ కఠిన చర్యలు చేపట్టింది. కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర ఆదేశాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్, తూనికలు--కొలతల శాఖ అధికారులు అక్టోబర్ 29 నుంచి 31 వరకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని చిల్లర, టోకు వ్యాపార సంస్థలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొత్తం 18 వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకుని, 11 కేసులు నమోదు చేశారు.తనిఖీల్లో పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. 25 కిలోల బియ్యం బస్తాలపై 26 కిలోలుగా పేర్కొన్న లేబుళ్లు వేసి వినియోగదారులను తూకంలో మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తయారీదారులు ముద్రించిన అసలు ధరపై అధిక ధరల స్టిక్కర్లు అతికించి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అవసరమైన వ్యాపార, జీఎస్టీ, కార్మిక, ఆహార భద్రత లైసెన్సులు లేకుండానే కొందరు వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తేలింది. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, పక్కదారి పట్టించడం వంటి ఉల్లంఘనలను కూడా గుర్తించారు.

పునరావృతంగా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు

అక్రమాలకు పాల్పడిన వారిపై అధికారులు కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా చర్యలకు దిగారు. సరూర్‌నగర్, జీడిమెట్ల, అల్వాల్ పోలీస్‌స్టేషన్లలో మొత్తం 11 ప్రథమ సమాచార నివేదికలు (ఎఫ్ఐఆర్‌లు) నమోదు చేశారు. నిత్యావసర వస్తువుల చట్టం, భారతీయ న్యాయ సంహిత కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. సంబంధిత నిబంధనల ప్రకారం నేరం నిరూపితమైతే ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

వినియోగదారుల ప్రయోజనాలే లక్ష్యం

ప్రజలకు నిత్యావసర సరుకులు సరైన ధరలకు అందేలా నిరంతర నిఘా కొనసాగిస్తామని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది. తూకంలో మోసం, అధిక ధరలకు విక్రయాలు, రేషన్ బియ్యం అక్రమ నిల్వలు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా తనిఖీలు మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపింది.

కాకతీయ విశ్వవిద్యాలయంలో హాకీ క్రీడాకారుల ఎంపిక పోటీలు



వరంగల్, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం హాకీ క్రీడాకారుల ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఎంపిక పోటీలకు ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల నుంచి సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి, ప్రస్తుత డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ వై. వెంకయ్య హాజరయ్యారు. స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ టి. శాస్త్రి ఎంపిక పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీలకు సెలెక్టర్లుగా పీడీ శ్రీనివాస్ రెడ్డి (ఆదిలాబాద్), యాసిన్ (వాగ్దేవి), పీడీ మహేష్ (కిట్స్), డాక్టర్ అజయ్ రెడ్డి (వాగ్దేవి), పీడీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మట్టెడ కుమార్ వ్యవహరిస్తున్నారు. ప్రతిభ కలిగిన హాకీ క్రీడాకారులను గుర్తించి, వారికి ఉన్నత స్థాయి పోటీల్లో తగిన అవకాశాలు కల్పించడమే ఎంపిక పోటీల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్రతుపాను

విజయవాడ: పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్రతుపాను ఏర్పడింది. గడచిన 6 గంటల్లో గంటకు 14 కిమీ వేగంతో తీవ్ర తుపాన్ కదులుతోంది. సోమవారం మధ్యాహ్నానికి నెల్లూరుకు 120 కిమీ,కావలికు 140 కిమీ, తిరుపతి 170కిమీ,ఒంగోలుకు 180 కిమీ,బాపట్లకు 200 కిమీ, దూరంలో కేంద్రీకృతం అయింది. బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. దక్షిణ కోస్తా , రాయలసీమ మిగతా జిల్లాల్లోనూ అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయి. మంగళవారం తెల్లవారుజాము సమయంలో మధ్య ఒంగోలు సమీపంలో తీరాన్ని దాటే అవకాశం వుంది. తుపాను దగ్గరకు వచ్చే కొద్ది అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

చేవెళ్ల ఆర్డీఓను కలిసిన డాక్టర్ బరిగెల శివ, ఎస్.ఎస్. రాజు

చేవెళ్ల, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)

చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డిని జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ, రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎస్.ఎస్. రాజు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీఓతో సుమారు 40 నిమిషాలకు పైగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాంతానికి సంబంధించిన వివిధ సామాజిక, ప్రజా సంబంధిత అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న చర్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలపై తమ అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని డాక్టర్ బరిగెల శివ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చేవెళ్ల ప్రాంతంలో సామాజిక అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పార్థసింహారెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు తెలిపారు. సుమారు 40 నిమిషాల పాటు కొనసాగిన ఈ భేటీలో వివిధ అంశాలపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగినట్లు వెల్లడించారు. అనంతరం డాక్టర్ బరిగెల శివ, ఎస్.ఎస్. రాజు ఆర్డీఓకు ధన్యవాదాలు తెలిపారు. ఈ భేటీలో జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ, రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎస్.ఎస్. రాజు పాల్గొన్నారు.



వరంగల్‌లో 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్

వరంగల్, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)

తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026 (క్లస్టర్--డి)కు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియం, కిట్స్ కళాశాల, భీమారంలోని ఎస్వీఎస్ కళాశాలల్లో వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, కమిషనరేట్లకు చెందిన 1,535 మంది పోలీసు క్రీడాకారులు పాల్గొననున్నారు. మూడు రోజుల పాటు పలు క్రీడా విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. క్రీడాకారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



వయోవృద్ధులు గౌరవప్రదంగా జీవించేలా చేయడం అందరి బాధ్యత - డాక్టర్ అనితా రెడ్డి

వయోవృద్ధుల హక్కులకు భంగం కలిగిస్తే కఠినమైన చర్యలు



హన్మకొండ నవంబర్ 02(జై భీమ్ న్యూస్)

హన్మకొండ జిల్లా పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఉన్న సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ నందు సీనియర్ సిటిజన్స్ ఫోరం వరంగల్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ చంద్రమౌళి గారి అధ్యక్షతన నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ ఆత్మీయ సమావేశం చట్టాలపై అవగాహన, కార్యచరణ కార్యక్రమాల నిర్ణయాలపై నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ ,అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధులు ఇంట బయట గౌరవప్రదమైన జీవితాన్ని అనుభవించాలని అది వారి హక్కు అని అన్నారు, వారి హక్కులకు భంగం కలిగించినా, వారి పోషణ,రక్షణలో ఇబ్బంది కలిగించినా చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టును సంప్రదించవచ్చని అన్నారు, ఈ మధ్య పిల్లలు వివిధ కారణాల చేత తల్లిదండ్రుల దగ్గర ఉండకపోవడం తో వయోవృద్ధులు ఒంటరిగా ఉండవలసి వస్తుందని వారు జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైం స్,వివిధ క్రైంలకి సీనియర్ సిటిజన్స్ బలిఅవుతున్నారని, అపరిచితులైన పనివాళ్లని పెట్టుకున్నప్పుడు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని వారి ఆధార్ కార్డు, నివాసిత ప్రాంతం తెలుసుకోవాలని దీనిలో పోలీసుల సహాయం తీసుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి వయోవృద్ధులకు సూచించారు, ఏది ఏమైనా సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ పై మరియు చట్టం పై ప్రజల్లో అవగాహన అవసరం అని అది కల్పించేందుకు నా వంతు ప్రయత్నం నేను చేస్తున్నాని కానీ ఎందుకో ఈ తరానికి అమ్మ నాన్నలు పిల్లలకు బరువు అవుతున్నారన్నది జీర్ణించుకోలేని వాస్తవం అని,వృద్ధాప్యము శాపముగా మారుతుంది కొందరి వృద్ధులకు, ఇది కూడా పచ్చి నిజం అని, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ గా నా వంతు నేను చేయ గలిగింది చేస్తున్న, అయినా ఎందుకో ఎప్పుడు నాకు ఆవేదన గానే ఉంటుంది, ప్రతి సారి వచ్చే కేసులు చూస్తూంటే అందరూ ఆలోచించాల్సిన అంశం అనిపిస్తుంది, బుక్కేడు బువ్వ కూడ పెట్టను అంటున్నారు అమ్మ మా పిల్లలు అని చెబుతుంటే వింటున్న నా మనస్సు మెలిపెడుతుంది, అలాగే ప్రభుత్వం, మీరు చేసే పని సరిపోవడం లేదు మీ మెదడుకి ఇంకా పదునుపెట్టండి మా వృద్ధులకు న్యాయం చేయాలంటే అని పిటిషన్లు ఇచ్చే వయోవృద్ధులు అడుగుతున్నట్లే అని పించి ఆవేదనగా అనిపిస్తుందని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు,నేను చేయగలిగే ఏ సహాయ సహకారాలు కావాలన్న తాను చేయడానికి సిద్ధంగా ఉన్నానని వయోవృద్ధులకు డాక్టర్ అనితా రెడ్డి మాట ఇచ్చారు, డాక్టర్ అనితా రెడ్డి, చంద్రమౌళి, సెక్రటరీ దేవాచారీ, పి. వి. శ్రీనివాస్, విజయలక్ష్మి, గోపాల్ రావు, విజయ బాబు, సరళ, పొన్నాల రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు. – డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్, అనురాగ్ సొసైటీ చైర్మన్.

జై భీమ్ తెలుగు దినపత్రిక
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
POWER OF PEOPLE
సామాన్యుడి ఆయుధంగా

విద్యార్థుల భాగస్వామ్యంతోనే ఉద్యమాలు విజయవంతం

మాదిగ విద్యార్థి సమాఖ్యను సంస్థాగతంగా బలోపేతం చేయాలి: డా. గోవిందు నరేష్ మాదిగ



వరంగల్, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)

సమాజహితం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఇన్‌చార్జి డా. గోవిందు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం చేసి విజయం సాధించిన అనంతరం కుల, మత, వర్గ, లింగ వివక్షతలు లేని సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని జాఫర్ నిజాం హాల్‌లో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశం ఎంఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి బొచ్చు తిరుపతి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డా. గోవిందు నరేష్ మాదిగ హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ఏ ఉద్యమం విజయవంతమైనా దాని వెనుక విద్యార్థి శక్తి కీలకంగా ఉంటుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయవంతం కావడంలో మాదిగ విద్యార్థులు కూడా ముఖ్యమైన పాత్ర పోషించారని తెలిపారు. దేశంలో ఎన్నో ఏళ్లుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు కొనసాగుతున్నాయని, కుల, మత, లింగ వివక్షతల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధించాల్సిన అవసరం ఉందని, అన్ని రకాల వివక్షతలు తొలగిపోవాలని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాల బాటలో భవిష్యత్ ఉద్యమాలకు మంద కృష్ణ మాదిగ శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఉద్యమాన్ని మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందిస్తూ ప్రతి విద్యాసంస్థ, ప్రతి వసతి గృహంలో నూతన మాదిగ విద్యార్థి సమాఖ్య కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామం, ప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 20లోపు క్షేత్రస్థాయిలో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి నూతన మాదిగ విద్యార్థి సమాఖ్య కమిటీలను ఏర్పాటు చేసి, వారిని భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి సమాఖ్య జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు, జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ, వంగూరి ఆనంద్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ, జన్ను దినేష్ మాదిగ, ఏకు శంకర్ మాదిగ, మంద భాస్కర్ మాదిగ, కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, వడ్డేపల్లి మధుకర్ మాదిగ, గోవింద్ అభిలాష్ మాదిగ, చింతం సిద్ధు మాదిగ, ముకేష్ మాదిగ, సుకుమార్ మాదిగ, రాజశేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

చిల్లర కాంటాలతో పత్తి రైతులను దోచుకుంటున్న మధ్య దళారులు

పత్తి క్వింటాకు రూ.12 వేల మద్దతు ధర ప్రకటించాలి: ఏఐకేఎఫ్

వరంగల్, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)



గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టి, మార్కెట్లో పత్తి ధరల వ్యత్యాసాన్ని తొలగించి రైతులకు న్యాయం చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. పత్తి క్వింటాకు రూ.12 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రతినిధుల బృందం సోమవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి పత్తి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా పత్తి సాగు విస్తీర్ణం, దిగుబడి తగ్గిన పరిస్థితుల్లో పత్తికి డిమాండ్ పెరగాల్సి ఉండగా, ధరలు తగ్గిస్తూ రైతులను నష్టపరచడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో 49 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేసినప్పటికీ ఎకరాకు నాలుగు నుంచి ఐదు క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదన్నారు. ఆసియాలోనే రెండో అతిపెద్ద మార్కెట్‌గా పేరున్న ఎనుమాముల మార్కెట్లో ఈ సీజన్‌లో ఇతర మార్కెట్లతో పోలిస్తే ఒక్కసారి కూడా అత్యధిక ధర పలకకపోవడం దారుణమన్నారు. 'జెండా పాట' పేరుతో కొంతమంది రైతుల పత్తికి మాత్రమే అధిక ధర చెల్లించి, మిగతా రైతుల నుంచి క్వింటాకు రూ.500 నుంచి రూ.600 వరకు తక్కువ ధరకు కొనుగోలు చేయడం సరికాదన్నారు. మార్కెట్లో ఉన్న వే బ్రిడ్జి కాంటాలు పనిచేయకపోవడం సిగ్గుచేటని, మార్కెట్లో ధర నిర్ణయించిన తర్వాత లూజుగా వాహనాల్లో తీసుకువచ్చే పత్తిని బయట తూకం వేయడం, తూకాల్లో కోతలు విధించడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. మరోవైపు గ్రామాల్లో మధ్య దళారులు మార్కెట్ ధర కంటే తక్కువకు పత్తిని కొనుగోలు చేస్తూ, తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నా మార్కెట్ యంత్రాంగం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. తక్షణమే గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టి, ధరల వ్యత్యాసాన్ని తొలగించాలని, జెండా పాటను రైతులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతులు, కార్మికులకు నాణ్యమైన ఉచిత భోజనం అందించడంతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. పత్తి రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాకు రూ.12 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏఐకేఎఫ్ ప్రతినిధులు మార్కెట్ చైర్మన్ ఎర్ర ప్రియాంక, మార్కెట్ కార్యదర్శి నిషాని శ్రీనివాస్‌లకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. రెడ్డి హంసారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి కుసుంబ బాబురావు, రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య, జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్, ప్రజా సంఘాల నాయకులు వంగల రాగసుధ, గడ్డం నాగార్జున, ముక్కెర రామస్వామి, మాస్ సావిత్రి, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నాగేష్, మహమ్మద్ ఉస్మాన్, మంద భద్రయ్య, గోనె రామచంద్రు తదితరులు, రైతులు పాల్గొన్నారు.

బియ్యం బ్లాక్ మార్కెట్ దందాకు అడ్డుకట్ట వేయండి!

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి విక్రయాలు.. పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం కలెక్టర్ కు వినతి పత్రం..


వరంగల్, 2 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)



బియ్యం వ్యాపారులు ప్రభుత్వ ధరలను పట్టించుకోకుండా అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారన్న ఆరోపణలపై జిల్లా కన్స్యూమర్ ఫోరం ప్రతినిధులు స్పందించారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్, కన్వీనర్ ఎర్రబోయిన రాజశేఖర్ వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్న నేపథ్యంలో ప్రభుత్వం మూడు రకాల బియ్యానికి ధరలను నిర్ణయించిందని వారు తెలిపారు. బీపీటీ/కేఎన్ఎం రకం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్ సోనా కిలో రూ.74, హెచ్ఎంటీ/జై శ్రీరామ్ రకం కిలో రూ.79గా ధరలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అయితే కొందరు వ్యాపారులు ఈ ధరలను పక్కనపెట్టి కిలో రూ.80 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా బియ్యం విక్రయిస్తున్న వ్యాపారులపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినియోగదారులకు న్యాయమైన ధరలకు నాణ్యమైన బియ్యం అందేలా పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో ఆహార ధాన్యాల నిల్వలు అధికంగా ఉన్న నేపథ్యంలో తెల్ల రేషన్ కార్డుదారులకు 20 కిలోలు, ఆధార్ కార్డు కలిగిన వారికి 10 కిలోల చొప్పున కిలో రూ.38 ధరకు బియ్యం అందించే విధానాన్ని పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రానున్న ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం బాధ్యులు బెజ్జంకి ప్రభాకర్, నాగెల్లి సారంగం, బోయిని వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట..






గ్రావెల్ అనుమతులకు నూతన ఆన్‌లైన్ విధానం మూడు నుంచి ఐదు రోజుల్లో అనుమతులు.. ఐజీఎంఎస్ పోర్టల్‌ను ప్రారంభించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హన్మకొండ, నవంబర్ 2 (జై భీమ్ న్యూస్)

జిల్లాలో అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంతో పాటు గ్రావెల్ (మట్టి) తవ్వకాలకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఐజీఎంఎస్) పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నూతన పోర్టల్‌ను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నూతన విధానం అమలు తీరును మీడియాకు వివరించారు. గ్రావెల్ అనుమతుల కోసం ప్రజలు తమ మొబైల్ నంబర్‌ను నమోదు చేసి, ఓటీపీ ద్వారా పోర్టల్‌లోకి లాగిన్ అయి సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు సంబంధిత అధికారులకు చేరతాయని, రెవెన్యూ భూములకు సంబంధించిన అనుమతులను పరిశీలించి సాధారణంగా మూడు నుంచి ఐదు రోజుల్లో పరిష్కరించేలా విధానం రూపొందించినట్లు చెప్పారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమన్వయంతో పోర్టల్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సొంత పట్టా భూమి నుంచి గ్రావెల్ తీసుకోవాలనుకునే వారు పట్టాదారు పాస్‌బుక్ కాపీని అప్‌లోడ్ చేయాలని, ఇతరుల పట్టా భూమి నుంచి గ్రావెల్ తీసుకోవాలంటే భూయజమాని సమ్మతి పత్రాన్ని సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ భూముల విషయంలో సర్వే నంబర్, భౌగోళిక సమన్వయ వివరాలు తదితర సమాచారాన్ని అందించాల్సి ఉంటుందని వివరించారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన అంశాలుంటే దరఖాస్తును ఆ శాఖకు కూడా పంపిస్తామని తెలిపారు. నీటిపారుదల శాఖ రెండు రోజుల్లో పరిశీలించి తిరిగి రెవెన్యూ శాఖకు పంపుతుందని చెప్పారు. రెవెన్యూ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం వచ్చిన అనంతరం పరిమాణం ఎక్కువగా ఉంటే గనుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారని, పరిమాణం తక్కువగా ఉంటే జిల్లా స్థాయి పరిశీలన అనంతరం అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. అనుమతి మంజూరైన తర్వాత క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుందని, అందులో అనుమతించిన గ్రావెల్ పరిమాణం, తీసుకోవాల్సిన ప్రాంతం, గమ్యస్థానం, అనుమతి సమయం తదితర వివరాలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతించిన ట్రాక్టర్లు, ఇతర వాహనాల నంబర్లు కూడా నమోదు అవుతాయని, అనుమతి పొందిన వాహనాల ద్వారానే గ్రావెల్ తరలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అనుమతించిన ట్రిప్పుల సంఖ్య, వాస్తవంగా తరలించిన ట్రిప్పుల సంఖ్యను పర్యవేక్షించడంలో గ్రామపంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. పోర్టల్ వినియోగంపై రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. గ్రావెల్ అనుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత రుసుము గ్రామపంచాయతీలకు వెళ్లేలా విధానం రూపొందించినట్లు కలెక్టర్ చెప్పారు. గ్రామపంచాయతీలకు ప్రోత్సాహం కల్పించడంతో పాటు అనుమతుల ప్రక్రియలో పారదర్శకత తీసుకురావడమే దీని ఉద్దేశమన్నారు. ఈ పోర్టల్ ఇసుక అనుమతులకు వర్తించదని, కేవలం గ్రావెల్‌కు మాత్రమే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇసుక కోసం ఇప్పటికే ప్రత్యేక పోర్టల్ ఉందని తెలిపారు. ప్రస్తుతం గనుల శాఖ వద్ద ఉన్న పోర్టల్ ప్రధానంగా ప్రభుత్వ పనులకు అవసరమైన భారీ పరిమాణంలో మైనింగ్ అనుమతుల కోసం ఉపయోగిస్తున్నారని వివరించారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, ఇతర చిన్నచిన్న పనులకు తక్కువ పరిమాణంలో గ్రావెల్ అవసరమైనప్పుడు అనుమతులు పొందేందుకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. గ్రావెల్ అవసరమైన ప్రతి ఒక్కరూ నూతన పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్‌మెంట్ సిస్టం పోర్టల్‌కు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు. పోర్టల్ అమలుకు సంబంధించి మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు కలెక్టర్, అదనపు కలెక్టర్, గనుల శాఖ సహాయ సంచాలకులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్వో శ్రీనివాస్, గనుల శాఖ సహాయ సంచాలకులు రామాచారి, డీఆర్డీఓ మేన శ్రీను, సీపీఓ సత్యనారాయణరెడ్డి, జీడబ్ల్యూఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, సీ సెక్షన్ సూపరింటెండెంట్ చల్లా ప్రసాద్, సీజీజీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధాకృష్ణ, ఈడీఎం శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ఈటీఐ గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హన్మకొండ, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)



గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందిస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఈటీఐ) కార్యక్రమాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆర్ఎస్ఈటీఐ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఈటీఐ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు సంబంధించి 64 రకాల నైపుణ్య అభివృద్ధి కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలపై ముఖ్యంగా నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించేందుకు అన్ని గ్రామాలు, మండలాల్లోని ముఖ్య కూడళ్లలో గోడపత్రికలు, పోస్టర్లు ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆర్ఎస్ఈటీఐలో నిర్వహించే వివిధ కోర్సులు, శిక్షణ పొందేందుకు అవసరమైన అర్హతలు, సమర్పించాల్సిన పత్రాలు, దరఖాస్తు విధానం, మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన అధికారుల సెల్‌ఫోన్ నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఉచిత నైపుణ్య శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను పొందేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు





తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళిక
ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేయాలి..
లీకేజీలను అరికట్టాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హన్మకొండ, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)

జిల్లాలో రానున్న రోజుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదై భూగర్భ జలాలు అడుగంటిపోయే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వివిధ శాఖల అధికారులు చేపట్టాల్సిన చర్యలపై సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు జిల్లాలోని వివిధ ట్యాంకుల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు, సామర్థ్య వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నివాస ప్రాంతానికి సరిపడా రక్షిత మంచినీరు అందేలా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలన్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల్లో తాగునీటి సరఫరా పరిస్థితులను క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. నీటి వృథాకు ఏమాత్రం అవకాశం లేకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. నీటి సరఫరా సమయంలో పైప్‌లైన్లలో ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. పైప్‌లైన్లు, కార్ వాష్ సర్వీసులు తదితర ప్రాంతాల్లో నీటి వృథాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నీటి బొట్టు సద్వినియోగం అయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే సమస్యలపై ప్రతి నెల సమీక్షా సమావేశం నిర్వహించి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీబీ-జీ రామ్‌జీ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన జాబ్‌కార్డు దారులందరికీ ఉపాధి కల్పించాలని సూచించారు. ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యేలా ఎంపీడీఓలు ప్రత్యేకంగా పర్యవేక్షించి పనుల టర్నోవర్ పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య, ఎంపీడీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాలతో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్య





భవిష్యత్‌ను మార్చుకునేలా ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, నవంబర్ 2 (జై భీమ్ న్యూస్)

ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించేలా భవిత కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు, సంబంధిత వ్యక్తుల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి సమ్మిళిత విద్య అవగాహన, శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల అవసరాలను తల్లిదండ్రులు అర్థం చేసుకుని, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చొరవ చూపాలన్నారు. సమ్మిళిత విద్యలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐఈఆర్‌పీలు, ఇతర నిపుణులతో సమన్వయం చేసుకుంటూ పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. స్టీఫెన్ హాకింగ్, ఐజాక్ న్యూటన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి ప్రముఖులు ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందారని కలెక్టర్ గుర్తుచేశారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై పతకాలు సాధించిన దివ్యాంగ క్రీడాకారిణి దీప్తి జీవాంజిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దివ్యాంగ హక్కుల చట్టం-2016 ప్రకారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక జీవనం, ప్రజా సేవల్లో సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. దివ్యాంగుల పట్ల ఉన్న అపోహలు, వివక్షను తొలగించి సమాజంలోని అన్ని కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సమ్మిళిత విద్య ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అభ్యసించే అవకాశాలు కల్పించవచ్చన్నారు. ప్రశస్తి యాప్ ద్వారా పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రారంభ దశలోనే గుర్తించి స్క్రీనింగ్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వినికిడి, దృష్టి, శారీరక, మేధో, అభ్యాస, భాష తదితర అంశాలకు సంబంధించిన 21 రకాల వైకల్యాలను ప్రాథమికంగా గుర్తించి, అవసరమైన వారికి వైద్య, విద్యా సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమ సమన్వయకర్త, ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 18 మంది ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, 17 మంది ఐఈఆర్‌పీలు, ముగ్గురు ఫిజియోథెరపిస్టులు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి సామర్థ్యం, అవసరాలను బట్టి వ్యక్తిగత విద్యా ప్రణాళిక రూపొందించి చదవడం, రాయడం, అక్షరాలు, సంఖ్యలు, ప్రాథమిక గణిత నైపుణ్యాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా శిక్షణ అందిస్తామని, తీవ్రమైన లేదా బహుళ వైకల్యాల కారణంగా పాఠశాలకు హాజరుకాలేని పిల్లలకు ఇంటి వద్దే విద్య, అభివృద్ధికి సంబంధించిన శిక్షణ అందించేలా ప్రత్యేక ఉపాధ్యాయులు మార్గదర్శనం చేస్తారని వివరించారు. వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, వాకింగ్ ఎయిడ్స్, వినికిడి పరికరాలు తదితర సహాయక పరికరాలను అవసరమైన విద్యార్థులకు అందించేందుకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రతి మండలంలో వారానికి రెండుసార్లు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ సేవలు అందించేలా శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుడు సంతోష్ ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకోగా, దివ్య బృందం పాటలు ఆలపించింది. కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి దివ్యాంగులకు సంబంధించిన వివిధ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజారెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ మహేష్ నాయక్, డీసీసీబీ సెక్రటరీ కృష్ణమూర్తి, ప్లానింగ్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, ఏఎస్ఓ వేణుగోపాల్, జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, మండలాల ఎంఈఓలు, ప్రత్యేక ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 5న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

ఏలూరు జాయింట్ లేబర్ కమిషనర్ ఏ. గణేష్

రాజమహేంద్రవరం, నవంబర్ 2 (జై భీమ్ న్యూస్)

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 5న తూర్పుగోదావరి జిల్లాలోని దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు జోన్-2, ఏలూరు జాయింట్ లేబర్ కమిషనర్ ఏ. గణేష్ తెలిపారు. రాష్ట్ర కార్మిక కమిషనర్, విజయవాడ ఆదేశాల మేరకు ఈ సెలవు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని దుకాణాలు, వాణిజ్య సంస్థల యజమానులు తమ వద్ద పనిచేస్తున్న కార్మికులకు నవంబర్ 5న తప్పనిసరిగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (అమలు), రాజమహేంద్రవరం కాశి శివ నాగ మల్లేశ్వరరావు సూచించారు. కార్మికులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు వీలుగా యాజమాన్యాలు చట్ట ప్రకారం వేతనంతో కూడిన సెలవును అమలు చేయాలని ఆయన కోరారు. ఎన్నికల రోజున కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యాజమాన్యాలు సహకరించాలని సూచించారు.



ప్రజావాణిలో 198 అర్జీలు స్వీకరణ

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్, అక్టోబర్ 26 (జై భీమ్ న్యూస్)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 198 అర్జీలు స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 69 అర్జీలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 32, ఉపాధి శాఖకు 12, లీడ్ బ్యాంక్‌కు 12 అర్జీలు రాగా, ఇతర శాఖలకు సంబంధించి మరో 73 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, లీడ్ బ్యాంక్, ఉపాధి శాఖలకు సంబంధించిన సమస్యలతో పాటు వృద్ధులు తమ సమస్యల పరిష్కారం కోసం పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి పిటిషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, అర్హత మరియు నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ వసంత, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌సీడీసీ సర్వేకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ

1.50 లక్షల ఇళ్లలో కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వే..
1,200 మంది అనుమానితుల గుర్తింపు..
10 మందికి వ్యాధి నిర్ధారణ





హన్మకొండ, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)

జిల్లాలో నిర్వహిస్తున్న ఎల్‌సీడీసీ (లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్) ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేను రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ విజయ నిర్మల క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మదన్ మోహన్‌రావుతో కలిసి హనుమకొండ పట్టణంలోని బోడగుట్ట, సోమిడి, లష్కర్ సింగారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కాజీపేట దర్గా బస్తీ దవాఖాన, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న విధానం, కుష్ఠు వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తిస్తున్న తీరును పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా పరీక్షించాలని సిబ్బందికి సూచించారు. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి తగిన చికిత్స అందించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,50,402 గృహాలను సందర్శించి, 6,05,000 మందిని పరీక్షించగా 1,200 మంది అనుమానితులను గుర్తించారు. వారిలో 10 మందికి కుష్ఠు వ్యాధి నిర్ధారణ కాగా, వారికి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని రాష్ట్ర పరిశీలకులు తెలిపారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి, సర్వే సందర్భంగా పూర్తి వివరాలను అందించాలని కోరారు. సర్వేను ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నాణ్యతతో, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ వివేక్ వర్ధన్, డాక్టర్ అనిత, డాక్టర్ రజా హైదర్, వంగర వైద్యాధికారులు డాక్టర్ రహమాన్, డాక్టర్ రూబీనా, డీహెచ్ఈఓ సందెల శ్రీనివాస్, డీపీఎంవోలు రవీందర్, ఎల్లయ్య, దేవ్‌సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లెప్రసీ నోడల్ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

ఎమ్మెల్సీ ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)


ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వరంగల్ ఓ సిటీ నుంచి కాశీబుగ్గ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజలకు ఓటరు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం కావాలంటే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, ఓటు హక్కు వినియోగంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. స్వీప్ కార్యక్రమాల ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటరు నమోదు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ వసంత, స్వీప్ నోడల్ అధికారి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటితో ప్రయాణికుల అవస్థలు

నాన్‌స్టాప్ బస్ కౌంటర్ వద్ద నిలిచిన నీరు.. ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డా. మేడపాటి ఇమ్మానుయేల్ విజ్ఞప్తి

కాకినాడ, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)



కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమీపంలో ఉన్న నాన్‌స్టాప్ బస్ కౌంటర్ వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసిన ప్రతిసారీ కౌంటర్ పరిసర ప్రాంతంలో నీరు నిలిచి ఉండటంతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు అవస్థలు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్ కౌంటర్‌కు చేరుకోవడానికి ప్రయాణికులు నిలిచిన నీటిలో నుంచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో దుస్తులు తడవడంతో పాటు, జారిపడే ప్రమాదం కూడా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు సక్రమంగా వెళ్లిపోయేలా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడం, ఉన్న కాలువలు సరిగా పనిచేయకపోవడం వల్లే సమస్య తీవ్రంగా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. వర్షం ఆగిపోయిన తర్వాత కూడా నీరు చాలాసేపు నిలిచిపోవడంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, తద్వారా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ సమస్యపై మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి బస్ కౌంటర్ పరిసరాల్లో నిలిచిన వర్షపు నీటిని తొలగించాలని సామాజిక శాస్త్రవేత్త, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ కోరారు. భవిష్యత్తులో వర్షం కురిసినప్పుడు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బస్ కౌంటర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నీటి నిల్వకు శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు.



హెచ్ఐవీ నియంత్రణలో సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ సత్య శారద





95-95-95 లక్ష్యాల సాధనలో వరంగల్ జిల్లా.. "సురక్షిత్ జిల్లా"గా గుర్తింపు

వరంగల్, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)

హెచ్ఐవీ నివారణ, నియంత్రణ కార్యక్రమంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో) నిర్దేశించిన 95-95-95 లక్ష్యాలను సాధించి వరంగల్ జిల్లా "సురక్షిత్ జిల్లా" హోదాను పొందిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం, ఈవీటీఎస్ క్లినికల్ కమిటీ సమావేశం, నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. 95-95-95 లక్ష్యాల సాధనలో కృషి చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజారెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, సహయోగి ప్రతినిధి మంజులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. నాకో నుంచి అందిన ప్రశంసాపత్రాన్ని అందజేసి జిల్లా సాధించిన విజయాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాను త్వరలోనే "సురక్షిత్ ప్లస్" హోదా సాధించే దిశగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి గర్భిణికి గర్భధారణ మొదటి త్రైమాసికంలోనే హెచ్ఐవీ, సిఫిలిస్, హెచ్‌బీఎస్ఏజీ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందించడం ద్వారా తల్లి నుంచి బిడ్డకు వ్యాధులు సంక్రమించకుండా నివారించవచ్చని తెలిపారు. ఈవీటీఎస్ క్లినికల్ కమిటీ సమావేశంలో తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ, సిఫిలిస్ సంక్రమించకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, గర్భిణులకు సకాలంలో పరీక్షలు నిర్వహించడం, అవసరమైన చికిత్స అందించడం, నిరంతర పర్యవేక్షణ తదితర అంశాలపై చర్చించారు. గుర్తించబడని కొత్త హెచ్ఐవీ పాజిటివ్ కేసులను గుర్తించి, బాధితులను సకాలంలో ఏఆర్‌టీ చికిత్సకు అనుసంధానం చేయాలని కలెక్టర్ సూచించారు. ఏఆర్‌టీ మందులను క్రమం తప్పకుండా వినియోగించేలా పర్యవేక్షించాలని అన్నారు. ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స, మందుల క్రమబద్ధమైన వినియోగం ద్వారా హెచ్ఐవీ వ్యాప్తిని నియంత్రించడంతో పాటు హెచ్ఐవీతో జీవిస్తున్న వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, డాక్టర్ సాజిదా బేగం, న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస, డాక్టర్ పద్మ, ఆర్ఎంఓ డాక్టర్ సత్యజిత్ రే, ఏఆర్‌టీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సూర్యప్రకాష్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, డెమో వెంకటేశ్వర్లు, నాగరాజు, ఐసీటీసీ కౌన్సిలర్ చంద్రమోహన్, సంపత్ కుమార్, అశోక్ కుమార్, పీపీటీసీటీ కౌన్సిలర్ విజయ, రాజు, మహేష్, డీఎస్ఆర్‌సీ కౌన్సిలర్ కీర్తి, సతీష్ కుమార్, శ్యామలత, సహయోగి ప్రతినిధి మంజుల, మారి, లింక్ వర్కర్ స్కీమ్ ప్రతినిధులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వరంగల్ జిల్లాను "సురక్షిత్ ప్లస్" హోదా దిశగా తీసుకెళ్లేందుకు హెచ్ఐవీ నివారణ, నియంత్రణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

పౌర సంక్షేమ సంఘం డిమాండ్

కాకినాడ, నవంబర్ 2 (జై భీమ్ న్యూస్)

విలీన గ్రామాలకు సంబంధించిన కోర్టు వ్యాజ్యాలు పరిష్కారం అవుతున్న నేపథ్యంలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియను పునఃపరిశీలించి, ఆరు విలీన గ్రామాలతో పాటు 42, 48 డివిజన్లను కలిపి మొత్తం 68 డివిజన్లతో ఎన్నికలు నిర్వహించాలని పౌర సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నవంబర్ 3న విలీన గ్రామాలకు సంబంధించిన రాష్ట్రస్థాయి పెండింగ్‌లో ఉన్న 72 వ్యాజ్యాలపై పరిష్కారం వచ్చే అవకాశం ఉన్నందున, ఆ తీర్పులకు అనుగుణంగా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు. గతంలో 42, 48 డివిజన్లకు సంబంధించిన అంశాలు పెండింగ్‌లో ఉండగానే, కేవలం ఒక్కరోజు వ్యవధిలో 66 డివిజన్ల సరిహద్దులను విభజించడం, అనంతరం నాలుగు రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేసి గెజిట్ విడుదల చేయడం వల్ల అనేక లోపాలు ఏర్పడ్డాయని ఆయన ఆరోపించారు. 15 డివిజన్లకు అనుకూలంగా ఉండేలా మిగిలిన 66 డివిజన్ల సరిహద్దులను ఇష్టారాజ్యంగా మార్చారని విమర్శించారు. 42, 48 డివిజన్లకు సంబంధించిన రిట్ పిటిషన్లు డిస్మిస్ అయినప్పటికీ, వాటిని ఎన్నికల ప్రక్రియలో భాగం చేయకపోవడం సరైన చర్య కాదన్నారు. ఈ అంశంపై హైకోర్టులో దాఖలైన వ్యాజ్యం నవంబర్ 2న విచారణకు వచ్చిన నేపథ్యంలో, తదుపరి విచారణను నవంబర్ 15కు వాయిదా వేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరినట్లు తెలిపారు. నవంబర్ 3న విలీన గ్రామాలకు సంబంధించిన పెండింగ్ వ్యాజ్యాలు పరిష్కారం అయిన అనంతరం, వాటిని కలుపుకుని ఎన్నికలు నిర్వహించే ప్రక్రియ చేపట్టకుండా నోటిఫికేషన్ విడుదల చేస్తే న్యాయపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని రమణరాజు పేర్కొన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన ఆరు గ్రామాలు నవంబర్ 3న రిట్ పిటిషన్ల నుంచి విముక్తి పొందే అవకాశం ఉన్నందున, తుది తీర్పులకు అనుగుణంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి కార్పొరేషన్ పరిధిలోకి తీసుకుని ఎన్నికల నిర్వహణ చేపట్టాలని కోరారు. ఇప్పటికే 42, 48 డివిజన్లకు సంబంధించిన రిట్ పిటిషన్లు డిస్మిస్ అయినందున, ఆ రెండు డివిజన్లను కూడా కలిపి మొత్తం 68 డివిజన్లతో కాకినాడ కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహించడం చట్టబద్ధమైన చర్య అవుతుందని అన్నారు. కోర్టు కేసులు పరిష్కారమైన తర్వాత విలీన గ్రామాలను, 42, 48 డివిజన్లను ఎన్నికలు నిర్వహించకుండా కాకినాడ కార్పొరేషన్‌లో కొనసాగించడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 68 డివిజన్లతో ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు పౌర సంక్షేమ సంఘం తరఫున ఈ-మెయిల్‌తో పాటు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా లేఖలు పంపినట్లు తెలిపారు.

మేయర్ రిజర్వేషన్‌పై కూడా అభ్యంతరం

కాకినాడ మేయర్ పదవికి సంబంధించిన రిజర్వేషన్ అంశంపై కూడా పౌర సంక్షేమ సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. 73, 74వ రాజ్యాంగ సవరణలకు అనుగుణంగా రొటేషన్ విధానంలో మేయర్ రిజర్వేషన్‌ను నిర్ణయించాలని రమణరాజు కోరారు. కాకినాడ ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉన్న నేపథ్యంలో ఎలాంటి అప్‌గ్రేడ్ లేకుండా రొటేషన్ చక్రాన్ని వెనక్కి తీసుకువచ్చి బీసీ మహిళకు మేయర్ పదవిని రిజర్వ్ చేయడం రాజ్యాంగబద్ధంగా సముచితం కాదని పేర్కొన్నారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్సీ మహిళ, ఎస్టీ మహిళ, బీసీ జనరల్ లేదా ఓసీ జనరల్ కేటగిరీల్లో రిజర్వేషన్ రావాల్సి ఉంటుందని అన్నారు. బీసీ కమిషన్ డెడికేటెడ్ కమిటీ నివేదిక ఆధారంగా జీవో జారీ చేసి అమలు చేసిన అంశంపై చట్టపరమైన ప్రక్రియ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం కాకినాడను గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేసిన తర్వాతే రొటేషన్ చక్రం మారి మేయర్ పదవికి బీసీ మహిళ రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలను చట్టపరమైన వివాదాలకు తావులేకుండా సజావుగా నిర్వహించి, నగర అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సంఘం నిధులు అందేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు కోరారు.

బ్రతుకు పోరాటంలో అప్పుల భారం..

రూ.2 లక్షల అప్పు తిరిగి రాక మనోవేదన.. బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి

మాజీ సర్పంచ్‌పై కుటుంబ సభ్యుల ఆరోపణలు.. అప్పు డబ్బుల కోసం పలుమార్లు వేడుకున్నా ఫలితం లేదని ఆవేదన

రాయపర్తి, 2 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

అవసరానికి ఆదుకుంటాడని నమ్మి ఇచ్చిన అప్పు, తిరిగి తీసుకోవడానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో ఓ వృద్ధ రైతు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి వస్తాయో రావోనన్న ఆందోళనతో మానసిక ఒత్తిడికి లోనై, బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై ప్రాణాలు కోల్పోయిన ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో విషాదాన్ని నింపింది.గ్రామానికి చెందిన ముద్దబోయిన ముత్తయ్య (75) మాజీ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్‌కు రూ.2 లక్షలు అప్పుగా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెల్లడించారు. కొంతకాలం తర్వాత తనకు అత్యవసరంగా డబ్బులు అవసరం కావడంతో ఇచ్చిన అప్పును తిరిగి చెల్లించాలని ముత్తయ్య కోరినట్లు తెలిపారు. అయితే డబ్బులు తిరిగి ఇవ్వకుండా మాజీ సర్పంచ్ కాలయాపన చేస్తూ వచ్చారని, పలుమార్లు అడిగినా సరైన సమాధానం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కష్టపడి సంపాదించిన సొమ్ము తిరిగి రాకపోవడంతో ముత్తయ్య తీవ్ర ఆవేదనకు గురయ్యాడని, కుటుంబ సభ్యులతోనూ తన బాధను పంచుకున్నాడని పేర్కొన్నారు. ఈ క్రమంలో మానసిక ఒత్తిడికి లోనైన ఆయనకు వారం రోజుల క్రితం రక్తపోటు పెరిగి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు తెలిపారు. వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఒకరి అవసరానికి నమ్మకంతో ఇచ్చిన సొమ్ము తిరిగి రాకపోవడం, దాని కోసం పదేపదే వేడుకోవాల్సిన పరిస్థితి రావడం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. అప్పు వ్యవహారంపై గ్రామంలో చర్చ జరుగుతోంది. ముత్తయ్య కుటుంబానికి న్యాయం జరగాలని, అప్పుగా ఇచ్చిన రూ.2 లక్షలు తిరిగి ఇప్పించేలా సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.నమ్మకంతో ఇచ్చిన సొమ్ము తిరిగి రాకపోతే బాధితులు ఎవరిని ఆశ్రయించాలి? అప్పు వ్యవహారంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.







భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర హోంమంత్రి మంత్రి అమిత్ షా.

హైదరాబాద్ : నగర పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చార్మినార్ సమీపంలోని ప్రసిద్ధ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి వేద ఆశీర్వచనాలతో తీర్థప్రసాదాలు అందజేశారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు





నవంబర్ 4వ తేదీ ఉదయానికే ఎన్నికల సామగ్రి, సిబ్బంది తరలింపునకు సిద్ధం కావాలి
పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ఎన్నికల సిబ్బందికి భోజన వసతి కల్పించాలి: జిల్లా ఎన్నికల అధికారి కీర్తి

రాజమహేంద్రవరం, నవంబర్ 2(జై భీమ్ న్యూస్)

నవంబర్ 5న నిర్వహించనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. నవంబర్ 4వ తేదీ ఉదయానికే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి, పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. రవాణా సౌకర్యాలు, వాహనాల లభ్యత, సిబ్బంది కేటాయింపు తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి భోజనం, తాగునీరు, విశ్రాంతి వంటి సౌకర్యాలను కల్పించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నవంబర్ 4, 5 తేదీల్లో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు ప్రతి దశను నిశితంగా పర్యవేక్షించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ విధానాలు, భద్రతా ఏర్పాట్లు తదితర నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జెడ్పీ సీఈఓ ఎం. రాజు, డీడీఓ కె. రత్నకుమారి, డీఎల్‌డీఓలు పి. వీణాదేవి, కె. శ్రీనివాస్, ఎస్ఎస్ఏ పీడీ ఎస్. సుభాషిణి, డీఐపీఆర్ఓ కె. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే

మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.



రిజిస్ట్రేషన్ల మాటున అదనపు వసూళ్ల ఆరోపణలు!

గజానికి రూ.200 చొప్పున అదనపు వసూళ్లా?
డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నా డబ్బులిస్తేనే కదలిక!
మంత్రి బంధువునంటూ అధికార దర్పమా?
ఆరోపణలపై ఉన్నతాధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటి?

హనుమకొండ, 2 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

హనుమకొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ వ్యవహారశైలిపై అదనపు వసూళ్ల ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. రిజిస్ట్రేషన్‌కు అవసరమైన డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నప్పటికీ గజానికి రూ.200 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు చెల్లించని పక్షంలో డాక్యుమెంట్ల ప్రక్రియలో జాప్యం చేస్తున్నారనే విమర్శలు బాధితుల నుంచి వ్యక్తమవుతున్నాయి. రోజుకు సుమారు 90 నుంచి 100 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అవుతుండగా, వాటిలో దాదాపు 40 వరకు మార్ట్‌గేజ్ డాక్యుమెంట్లు ఉంటున్నట్లు సమాచారం. ఇంతటి లావాదేవీలు జరిగే కార్యాలయంలో అదనపు వసూళ్ల ఆరోపణలు రావడం వెనుక వాస్తవాలేమిటి? ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములతో పాటు అదనపు మొత్తాలు ఎందుకు చెల్లించాల్సి వస్తోంది? ఈ వ్యవహారంపై ప్రశ్నిస్తే తాను మంత్రి బంధువునంటూ, తనపై ఎవరు చర్యలు తీసుకుంటారంటూ ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ వ్యాఖ్యానిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. గతంలో ఖమ్మం రూరల్



సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేసిన సమయంలోనూ సంబంధిత అధికారిపై ఆరోపణలు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.

ఉన్నతాధికారుల మౌనం వెనుక కారణమేమిటి?


ఒకవైపు సామాన్య ప్రజలు తమ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, మరోవైపు ఇలాంటి ఆరోపణలు వెలుగులోకి రావడం రిజిస్ట్రేషన్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. గజానికి రూ.200 వసూలు చేస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవమెంత? ఈ అదనపు మొత్తాలు ఎవరి చేతికి చేరుతున్నాయి? గతంలో వచ్చిన ఫిర్యాదులపై శాఖాపరమైన విచారణ జరిగిందా? ఉన్నతాధికారులకు ఈ వ్యవహారం తెలిసినా చర్యలు తీసుకోవడం లేదా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. కార్యాలయ సీసీటీవీ దృశ్యాలు, రిజిస్ట్రేషన్ లావాదేవీలు, ఫీజుల రికార్డులు, బాధితుల ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి నిజానిజాలు నిగ్గుతేల్చాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత శాఖ ఉన్నతాధికారులపై ఉంది. హనుమకొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ వ్యవహారంపై జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఎప్పుడు స్పందిస్తారు? విచారణకు ఆదేశిస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుళ్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్తంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE | సమస్యలపై సమరంగా | Jai Bheem | సామాన్యుడి ఆయుధంగా

ప్రేమలో దారుణంగా మోసపోయా: రెజీనా కసాండ్రా

ప్రేమలో మోసపోయి డిప్రెషన్‌కు గురయ్యానన్న రెజీనా

2020లో తన జీవితంలో ఈ చేదు అనుభవం ఎదురైందని వెల్లడి

ఇతరుల ప్రేమ కన్నా మనల్ని మనం ప్రేమించుకోవడం ముఖ్యమన్న నటి



విభిన్నమైన పాత్రలతో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రెజీనా కసాండ్రా... తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి సంచలన విషయాలు వెల్లడించారు. గతంలో తాను ప్రేమలో దారుణంగా మోసపోయానని, ఆ కారణంగా తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లానని ఆమె తెలిపారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో నటించిన 'మూకుత్తి అమ్మన్ 2' (తెలుగులో 'మహాశక్తి') చిత్ర ప్రచార కార్యక్రమాల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ... "2020లో నా జీవితంలో ఊహించని ఘటన జరిగింది. నేను ప్రేమించిన వ్యక్తి నన్ను మోసం చేయడంతో ఆ బంధం ముగిసిపోయింది. ఆ పరిణామం నన్ను మానసికంగా కుంగదీసింది. చాలా కాలం డిప్రెషన్‌తో బాధపడ్డాను. ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టింది" అని రెజీనా భావోద్వేగానికి గురయ్యారు. ఈ కష్టకాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో సహాయపడిందని ఆమె అన్నారు. "ఇతరుల నుంచి ప్రేమను ఆశించే ముందు, మనల్ని మనం ప్రేమించుకోవడం చాలా ముఖ్యం" అని పేర్కొన్నారు. యువతులు లైంగిక వేధింపులు వంటి చేదు అనుభవాలు ఎదుర్కొన్నప్పుడు తమను తాము నిందించుకోవద్దని సూచించారు. బాధను మనసులో దాచుకోకుండా, నమ్మకమైన వారితో పంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆమె సలహా ఇచ్చారు.

గేమింగ్ రంగంలోకి సూపర్ స్టార్..

షాట్‌గన్ గేమ్స్‌లో మహేశ్ బాబు పెట్టుబడి

ముంబైకి చెందిన షాట్‌గన్ గేమ్స్‌లో వ్యూహాత్మక పెట్టుబడి

గ్లోబల్ మార్కెట్ కోసం 'టేక్‌డౌన్ జెనెసిస్' గేమ్ రూపకల్పన

దేశంలో ప్రతిభకు కొదవలేదన్న సూపర్ స్టార్

ప్రముఖ సినీ నటుడు మహేశ్ బాబు మరో కొత్త వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాడు. ఆయన తాజాగా గేమింగ్ పరిశ్రమలో పెట్టుబడిదారుడిగా మారాడు. ముంబైకి చెందిన ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ 'షాట్‌గన్ గేమ్స్'లో మహేశ్ వ్యూహాత్మక పెట్టుబడి పెట్టినట్టు ఆ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ కంపెనీ అంతర్జాతీయ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని పీసీ, కన్సోల్ గేమ్స్‌ను అభివృద్ధి చేస్తోంది. ఈ భాగస్వామ్యాన్ని షాట్‌గన్ గేమ్స్ సహ వ్యవస్థాపకులు జీత్ చందన్, విదిత్ మెహతా ధ్రువీకరించారు. ఈ ఒప్పందంలో భాగంగా అమెరికా, యూరప్, యూకే వంటి గ్లోబల్ మార్కెట్ల కోసం 'టేక్‌డౌన్ జెనెసిస్' పేరుతో ఒక యాక్షన్-అడ్వెంచర్ గేమ్‌ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. ప్రముఖ దర్శకుడు విక్కీ అరోరా నేతృత్వంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. ప్రపంచ స్థాయి పీసీ, కన్సోల్ గేమ్స్‌ను భారత్ కూడా తయారు చేయగలదని నిరూపించడమే తమ లక్ష్యమని కంపెనీ వ్యవస్థాపకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ బాబు మాట్లాడుతూ, దేశంలో సృజనాత్మక ప్రతిభకు ఎలాంటి కొదవ లేదని అన్నాడు. "కొత్త రంగంలోకి ప్రవేశించడం సంతోషంగా ఉంది. భారతీయ టాలెంట్‌పై నాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆయన వ్యాఖ్యానించాడు. ఇప్పటికే సినిమా నిర్మాణం, థియేటర్లు, హెల్త్ అండ్ వెల్‌నెస్ వంటి పలు వ్యాపారాల్లో ఉన్న మహేశ్ బాబు, తాజాగా గేమింగ్ రంగంలోకి ప్రవేశించడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ పెట్టుబడి విలువ ఎంత అనే వివరాలను ఇరుపక్షాలు వెల్లడించలేదు.



పా.రంజిత్ "వేట్టువం" మూవీ సంక్రాంతికి రిలీజ్

సరికొత్త కథా నేపథ్యాలతో అద్భుతమైన మేకింగ్ తో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసే దర్శకుడు పా. రంజిత్ "వేట్టువం" టైటిల్ తో మరో భారీ యాక్షన్ చిత్రాన్ని మన ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాలో ఆర్య, వి.ఆర్. దినేష్, శోభిత ధూళిపాళ్ల, కలైయరాసన్, మైమ్ గోపి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "వేట్టువం" సినిమాను లెర్న్ అండ్ టీచ్ ప్రొడక్షన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రొడ్యూసర్స్ ఎస్. సాయి దేవానంద్, ఎస్. సాయి వెంకటేశ్వరన్, పా.రంజిత్ నిర్మిస్తున్నారు. భారీ పాన్ ఇండియా యాక్షన్ మూవీగా "వేట్టువం" తెరకెక్కుతోంది. ఈ రోజు మేకర్స్ ఈ సినిమా రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. వచ్చే సంక్రాంతి పండక్కి ఈ సినిమాను వరల్డ్ వైడ్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో 2027 సంక్రాంతి బాక్సాఫీస్ బరిలో మరో ఇంట్రెస్టింగ్ మూవీ చేరినట్లయింది. "వేట్టువం" సినిమా నేపథ్యాన్ని, పాత్రల స్వభావాలను, ఎంత భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారో వివరిస్తూ ఇటీవల రిలీజ్ చేసిన 'వరల్డ్ ఆఫ్ వేట్టువం' వీడియో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ వీడియోకు తెలుగులో రానా దగ్గుబాటి, మలయాళంలో సౌబిన్ షాహిర్, కన్నడ వెర్షన్ కు కిచ్చా సుదీప్, తమిళంలో పా. రంజిత్ వాయిస్ అందించడం క్రేజ్ తీసుకొచ్చింది. విభిన్న సమూహాల మధ్య ఉండే సంఘర్షణలు, పోరాటాలు, ఊహకందని సంఘటనలను ప్రధానాంశంగా తీసుకుని దర్శకుడు పా. రంజిత్ "వేట్టువం" సినిమాను రూపొందిస్తున్నారు. "వేట్టువం" పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్సిపీరియన్స్ అందించబోతోంది. నటీనటులు – ఆర్య, వి.ఆర్. దినేష్, శోభిత ధూళిపాళ్ల, కలైయరాసన్, మైమ్ గోపి, గురు సోమసుందరం, షబీర్ కల్లరక్కల్, జాన్ విజయ్, సాయి దీన, ఆనంద్ సామి, హరీశ్ ఉత్తమన్, లిజీ, లింగేష్ ప్రేమ్ కుమార్, కవిత భారతి, అర్?జన్, శాంతకుమార్, మెలోడీ మనీషా, నిమ్మి, రాఫేల్, విక్రమ్, నవీన్, ప్రకాశ్, తదితరులు.



48 ప్రభుత్వ స్కూళ్లను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి

ఉమ్మడి మెదక్ జిల్లాలో 48 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి

గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యమని వెల్లడి

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభం

ప్రముఖ సినీ నటి, సామాజిక కార్యకర్త మంచు లక్ష్మి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నడుం బిగించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు ఆమె తెలిపారు. తన 'టీచ్ ఫర్ చేంజ్' స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. ఈరోజు సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన మంచు లక్ష్మి... చౌటకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ 'టీచ్ ఫర్ చేంజ్' ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన లక్ష్మి... గ్రామీణ విద్యార్థుల కోసం అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. దత్తత తీసుకున్న పాఠశాలల్లో స్మార్ట్ ఎల్ఈడీ టీవీలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు ఆమె వివరించారు. నాణ్యమైన విద్య ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.



ఆకాశంలో ఒక తార' సినిమా 'రాధే రాధే' పాట పాడిన దుల్కర్ సల్మాన్

వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న డిఫరెంట్ ఎమోషనల్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గున్నం, రమ్య గున్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాత్విక వీరవల్లి కథానాయికగా పరిచయమవుతుండగా, శ్రుతి హాసన్, రుహాని శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, పోస్టర్లతో ఆసక్తిని పెంచిన మేకర్స్.. తాజాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ప్రారంభిస్తూ రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ 'రాధే రాధే' సాంగ్ పెద్ద హిట్ అయ్యింది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ఓ స్పెషల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్, హీరో దుల్కర్ సల్మాన్ కలిసి 'రాధే రాధే' పాటను ఆలపిస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాటను రూపొందించిన తీరు, దాని వెనుక ఉన్న భావోద్వేగాలను పంచుకున్నారు. కేవలం పాట మాత్రమే కాకుండా, 'ఆకాశంలో ఒక తార' సినిమా వెనుక ఉన్న ఎమోషనల్, సోల్‌ఫుల్ జర్నీని కూడా ఈ వీడియో ద్వారా ప్రేక్షకులకు పరిచయం చేశారు. దుల్కర్ సల్మాన్, జీవీ ప్రకాష్ కలిసి పాట పాడిన తీరు, పాట వెనుక ఉన్న భావోద్వేగాలు ఈ వీడియోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో ఈ స్పెషల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే హిట్‌గా నిలిచిన 'రాధే రాధే' పాటకు సంబంధించిన ఈ వీడియో ప్రేక్షకులను మరింత ఆకట్టుకుంటోంది. ఈ చిత్రానికి సుజిత్ సారంగ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. శ్వేత సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్. 'ఆకాశంలో ఒక తార' చిత్రం 2026 నవంబర్ 20న తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. నటీనటులు: దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లి, శ్రుతి హాసన్, రుహాని శర్మ.



చంద్రబోస్ క్లాప్‌తో నూతన చిత్రం ప్రారంభం

సకల సమృద్ధిఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న ప్రొడక్షన్ నంబర్ 1 చిత్రం ఈరోజు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం అయింది. హీరో రాజీవ్ వర్మ, హీరోయిన్ మలైకా టి. వాసుపాల్ జంటగా నటిస్తున్నారు. ఈ జంటపై క్లాప్ చంద్రబోస్ కొట్టారు. ప్రొడ్యూసర్ కనుమూరి ప్రసాద్ రాజు కెమెరా స్విచ్ ఆన్ చేయగా, చిత్ర దర్శకుడు గౌతమ్ ప్రసాద్ యల్లపు ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. ఈ చిత్రం తొలి షెడ్యూల్ ఈ నెల 12 నుంచి ప్రారంభం కానుంది. ఈ చిత్రంతో గౌతమ్ ప్రసాద్ యల్లపు దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేను సైతం గౌతమ్ ప్రసాద్ యల్లపు అందిస్తున్నారు. ఈ చిత్రంలో అజయ్ ఘోష్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, కుమనన్ అలియాస్ రమణ, జెమిని సురేష్, రమణ భార్గవ్, శివాజీ రాజా, ఆయూషి కీలక పాత్రలు పోషిస్తున్నారు. కనుమూరి ప్రసాద్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆర్‌కే సేనాపతి సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 12వ తేది నుంచి తొలి షెడ్యూల్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రాన్ని నాలుగు షెడ్యూల్స్‌లో ముగించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మిగిలిన షెడ్యూల్స్ కోనసీమ పరిసర ప్రాంతంలో జరుగనున్నాయి. ఇది ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్‌లో జరిగే ప్రేమ కథ చిత్రం, కుటుంబం మొత్తం ఈ చిత్రాన్ని చూసి హాయిగా ఎంజాయ్ చేసే విధంగా దర్శకుడు చిత్రీకరిస్తున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM